RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 158 పేజీలు: 08 ఆదివారం23 నవంబర్2025

# డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన ఏఐసీసీ

## తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది.డీసీసీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సగానికి పైగా కేటాయించింది. ఆదిలాబాద్– నరేష్ జాదవ్, అసిఫాబాద్ – ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం – తోట దేవీ ప్రసన్న, భువనగిరి – బీర్ల అయిలయ్య, గద్వాల – ఎం. రాజీవ్ రెడ్డి, హన్మకొండ – వెంకటరాం రెడ్డి, హైదరాబాద్ – ఖలీఫ్ సైదుల్లా, జగిత్యాల – నందయ్య, జనగాం – లఖావత్ ధనావతి, భూపాలపల్లి – కరుణాకర్, కామారెడ్డి – మల్లిఖార్జున్, కరీంనగర్ – మేడిపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్ – వీ. అంజన్ కుమార్, ఖైరతాబాద్ – రోహిత్ ముదిరాజ్, ఖమ్మం – నూతి సత్యనారాయణ, ఖమ్మం కార్పొరేషన్ – దీపక్ చౌదరి, మహబూబాబాద్ – భూక్య ఉమా, మహబూబ్‌నగర్ – సంజీవ్ ముదిరాజ్, మంచిర్యాల – రఘునాథ్ రెడ్డి, మెదక్ – శివన్నగిరి ఆంజనేయులు గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి – తోటకూర వజ్రేష్ యాదవ్, ములుగు – పైడాకుల అశోక్, నాగర్ కర్నూలు – డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నల్గొండ – కైలాశ్ నేత, నారాయణ్‌పేట్ – కొల్లుకుదురు ప్రశాంత్ రెడ్డి, నిర్మల్ – వెడ్మ బొజ్జు, నిజామాబాద్ – నగేశ్ రెడ్డి, నిజామాబాద్ కార్పొరేషన్ – బొబ్బిలి రామకృష్ణ, పెద్దపల్లి – ఎంఎస్ రాజ్ ఠాకూర్, రాజన్న సిరిసిల్ల – సంగీతం శ్రీనివాస్, సికింద్రాబాద్ – దీపక్ జాన్, సిద్దిపేట్ – ఆంక్షా రెడ్డి, సూర్యాపేట్ – గుడిపాటి నర్సయ్య, వికారాబాద్ – ధారాసింగ్ జాదవ్, వనపర్తి – శివసేనా రెడ్డి, వరంగల్ – మహ్మద్ అయ్యుబ్‌లను డీసీసీ అధ్యక్షులుగా నియమించారు.





## రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్

ప్రజా గొంతుక డెస్క్ రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతున్నాయని అధికారులు సూచించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్‌తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలనిమంత్రి పొన్నం ప్రభాకర్ నిర్ణయించారు.ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్‌తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడం, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

## దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించాలి



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29న 'దీక్షా దివస్'ను ఘనంగా నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.దశాబ్దంన్నర క్రితం, పార్టీ అధినేత కేసీఆర్.. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్ష చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్రలో గొప్పదైన ఈ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

## పెన్నుల మీద మన్ను గప్పితే గన్నులై మొలకెత్తుతాయి'



ప్రజా గొంతుక డెస్క్ పెన్నుల మీద మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయిబీ మీ గడీలను కుప్పకూలుస్తాయి" అన్న అందెశ్రీ నినాదాన్ని ఆయన ఉటంకించారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్రానికి అందించారని, అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని తెలిపారు. తెలంగాణ సాకారమైన తర్వాత.. అందెశ్రీ వంటి కీలక వ్యక్తులను కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందని.. ఆ పాట పదేళ్లుగా మూగబోయి ఉండవచ్చని.. కానీ ప్రజల గుండెల్లో నిత్యం నిలిచిందని సీఎం పరోక్షంగా గత ప్రభుత్వాన్ని విమర్శించారు.






## శుభకార్యాలకు బ్రేక్

ప్రజా గొంతుక డెస్క్ నవంబర్ 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 17, 2026 వరకూ శుక్ర మౌఢ్యమి వుంటుంది. కనుక ఈ కాలంలో శుభముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సమయంలో వివాహాలు, పెళ్లి చూపులు, కొత్త ఇల్లు ప్రారంభం, గృహప్రవేశాలు, వాహనాలను కొనుగోలు చేయడం, పుట్టు వెంట్రుకలు తీయడం, చెవులు కుట్టించడం, నూతన వ్యాపారాలు ప్రారంభించడం, యాత్రలకు వెళ్లడం, చెరువులు తవ్వడం ఇత్యాది కార్యాలను చేయరాదని చెబుతున్నారు.ఐతే నిత్యకర్మలు చేయవచ్చని అంటున్నారు. రోజువారి చేసే ప్రయాణాలు, దైవానికి చేసే నిత్యారాధన, అభిషేకాలు, జపహోమ శాంతులు, నామకరణం, సీమంతం, అన్నప్రాశన, పాత ఇంటికి సంబంధించి మరమ్మతు చేయాల్సి వస్తే ఆ పనులు చేయించడం, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం వంటివి శుక్రమౌఢ్యమిలో కూడా చేయవచ్చని చెబుతున్నారు.



## రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన ముగించుకుని పుట్టపర్తికి ప్రయాణమయ్యారుహైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం23 నవంబర్2025



# హాస్పిటల్ వ్యర్థాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

## జనావాసాల మధ్య వ్యర్థాలను అంటిస్తున్న వైనం

**నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:22**నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఏరియా హాస్పిటల్ వ్యర్థాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలుడయాలసిస్ చేసిన వేస్ట్ మరియు ఆపరేషన్ చేసిన వేస్ట్ రక్తం కాటన్లు,హ్యాండ్ గ్లౌజులు అన్ని హాస్పిటల్లో ఒక ప్రాంతంలో గుంత తీసి అందులో వేసి వాటిని తగలబెడుతున్నారు ఆ పొగ వల్ల చుట్టుపక్క ప్రాంతాల మరియు హాస్పిటల్ లో ఉన్న రోగులకు కూడా చాలా సమస్యలు వస్తున్నాయి గతంలో సి ఏం ఓ కి మూడు సార్లు చెప్పడం జరిగింది ఇది నాలుగోసారి మళ్లీ చేస్తున్నారు కుళ్ళిపోయిన రక్తపు దూది ఇవన్నీ తగలబెట్టడం వల్ల చాలా దుర్వాసన ఆ వాసన వల్ల చుట్టు వాళ్లకు పక్కన వారు కనీసం భోజనాలు చేయడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు అధికారులు స్పందించి వ్యర్థాలను దూరంగా పంపే ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు

# సీనియర్ సిటిజన్ డీఎస్పీ బోసు కీ ఆత్మీయ సన్మానం





**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం 28వ వార్డు లక్ష్మీ నగర్ నివాసి డిఎస్పి బోసు ని. జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేసినారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోసు దేశ రక్షణ కొరకు జవానుగా, సింగరేణిలో చార్జిందుగా,కార్మికసంఘం నాయకునిగా.ఆయుర్వేద డాక్టర్ గా వివిధ రంగాలలోవిశేషకృషిచేసిప్రజలకుసేవలుఅందించినబోసునిఈసందర్భంగా పలువురుఅభినందించినారుఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజిరాల నారాయణ, ఆడిచర్ల రాజేశం, రామ్ దాస్, పి శ్రీనివాస్, దేవులపల్లి లక్ష్మీనారాయణ, చిప్పరామస్వామి, సత్యనారాయణ, బాపు, బి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బిసి లను మోసం చేసిన కాంగ్రెస్.దొడ్డి తాతారావు





**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి** కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం హామీ చతికలపడింది.అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ విమర్శించారు. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కి పంచాయతీ ఎన్నికల్లకు రావడం బిసి లను మోసం చేయడమే 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న అదవుడిగా బిసిల ఓట్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసారు.ఇప్పుడు కోర్టులో ఉందని మళ్లీ పాత రిజర్వేషన్లు పై ఎన్నికలకు వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ పరంగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కలిపిస్తామని ఒకపక్క మాయమాటలు చెప్పడం వలన బిసిల మనోభావాలను దెబ్బతీస్తున్నయీ పంచాయతీ స్థానిక ఎన్నికలో పార్టీ గుర్తు ఉండదు బిసిలకు 42 శాతం ఇస్తామని హామీ ఇవ్వడం ఎంత మోసం.ఇది బిసిలందరు పరిశీలన చేస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీలు బీసీ లను మోసం చేస్తున్నాయి ఈ రెండు పార్టీల అధికారంలో ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ కు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది అసెంబ్లీ తీర్మానం కూడా బీఆర్ఎస్ చేసింది మహిళ బిల్లు కూడా బీఆర్ఎస్ పోరాటం ఫలితమే బీసీ రిజర్వేషన్ ఇవ్వకపోతే మరొక పోరాటం తెలంగాణ రాష్ట్రంలో మొదలవుతుంది.అనేక ఉద్యమాలు పుట్టిన తెలంగాణలో బిసిల ఆత్మగౌరవాని కాపాడుకోవడానికి ఉద్యమంచేపడతారని తెలియజేస్తారు.

# దేశభక్తికి ప్రతీక వందేమాతరం





**తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక** వందేమాతరం గేయం150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల యందు విద్యార్థులచే సామూహిక వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వందేమాతరం యొక్క విశిష్టతను గొప్పతనాన్ని, వివరిస్తూ భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతర గేయం దేశభక్తి ,దేశ ఐక్యతకు ప్రతీక అన్నారు ,వందేమాతరం నినాదం స్వతంత్ర సంగ్రామానికి ఒక ప్రేరణ అన్నారు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం అన్నారు అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్ ఏడెల్లి రాం నరసింహారెడ్డి తలకొక్కుల శ్రీనివాస్ , కొన్నే రాజు ,చిలువేరి వెంకటేష్, రమేష్ రాజకుమార్, నాగభూషణం ,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన

# లింగాపురం కాంగ్రెస్ నాయకులు..

**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 22 నవంబర్ 2025.**నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి అదేశాల మేరకు , మృతురాలి కుటుంబానికి లింగాపురం కాంగ్రెస్ నాయకులు బియ్యం అందించారు..లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పసునూటి నాగేష్,స్వామి, పర్శరాములు తల్లి పసునూటి ఎలీషా కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా లింగాపురం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు1 క్వింటాల్ బియ్యం పంపిణి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి గౌడ్,తప్పేట సూరయ్య,ముదిగొండ చంద్రమౌళి,నమిండ్ల రాజు, నమిండ్ల నర్సయ్య,ముదిగొండ పోషయ్య,పసునూటి బాబు, పసునూటి రమేష్,మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం



**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 22** నవంబర్ 2025.చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో లిమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిలి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,లిముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో చీరలు పంపిణీ మొట్టమొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేసుకున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారునియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ** లోని బొడ్డు శ్రీను 18వ పడి సందర్భంగా తనుగుల మణికంఠ శర్మ గురుస్వామిచ్చే అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం జరిగినది. స్వామియే శరణం అయ్యప్ప స్వామి పాదం అయ్యప్ప పాదం అంటూ తల్లాడ లో మారు మోగిన అయ్యప్ప స్వాముల భక్త బృందం వేదిక కోట మైసమ్మ తల్లి ప్రాంగణం తల్లాడలో జరిగినది.పడిపూజ అనంతరం స్వాములకు అల్పాహారం తేనేటి విందు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గురుస్వాములు పెరిక నాగేశ్వరరావు, కొమ్మినేని రామయ్య, ఈలప్రోలు లాలయ్య, బొడ్డు మల్లయ్య, శ్రీకాంతు, మాల ధరించిన అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.తదనంతరం బొడ్డు శ్రీను గారికి ఘనంగా అయ్యప్ప స్వాములు సన్మానించడం జరిగింది.





# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లు ఉపసంహరించుకోవాలి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 22 ( ప్రజా గొంతుక )**కుత్బుల్లాపూర్ మండల సీఐటీయు కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ....కార్మికుల హక్కులను హరించే కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ అమలుకు విడుదల చేసిన నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని.4 లేబర్ కోడ్స్అమలు వల్ల కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడం కోసం కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల పనిగంటలు పెరుగుతాయని అసంఘటితరంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే హక్కులు పూర్తిగా నిర్వీర్యం అవుతాయని 2020లో పార్లమెంట్లో పెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దాదాపు 5 సంవత్సరాల నుండి దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటి అమలుకు ఇప్పుడు పచ్చ జెండా ఊపిందని అన్నారు కార్మిక వ్యతిరేక బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులోకం తిరగబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్. వీరేష్. దుర్గా నాయక్. తిమ్మప్ప. మల్లారెడ్డి శ్రీశైలం యాదవ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







# మాదారం 3 అంగన్వాడి సెంటర్లో ఈ సి సి ఇ డే ప్రోగ్రామ్స్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూరు మండలం శనివారం మాదారం 3 అంగన్వాడి సెంటర్లో 4.5.9 సెంటర్లతో కలిసి ఈ సి సి ఇ. డే పోగ్రంని సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ టీచర్ మీనా యాదలక్ష్మి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రతి నెల నాలుగవ శనివారం పేరెంట్స్ కి ఆహ్వానం అందించినారు పిల్లలను ఆటల పాటల ద్వారా మంచి వినోదాన్ని పంచుతూ వాళ్లకు అర్థమయ్యే రీతిలో విద్యను అందిస్తున్నామని పేరెంట్స్ కు తెలియజేయడమైనది అలాగే నర్సరీ ఎల్కేజీ యూకేజీ బుక్స్ ఇంగ్లీషులోనే విద్యా బోధన జరుగుతుందని పేరెంట్స్ కి వివరించినారు అలాగే అంగన్వాడి చిన్నారికి పుట్టినరోజు సందర్భంగా టీచర్స్ పేరెంట్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు

## బోధించే సబ్జెక్టుకు సంబంధం లేని విషయాలపై పరీక్ష పెట్టడం సరికాదు. "డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్22::మద్దూరు ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టం అమలుకన్న ముందు నియామకమైన వారికి టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, దానికి తగిన విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మద్దూరు మండలంలో



డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ మరియు ప్రమోషన్ పొందాలన్న వారు తప్పకుండా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులు కావాలని నిబంధన వల్ల ఉపాధ్యాయులు ఆందోళనలకు గురవుతున్నారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించే సమయంలోనే ఉపాధ్యాయులందరూ డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా నియాకమైనారు, మరల వారికి టెట్ పేరిట తిరిగి పరీక్షలు రాయాలానడం సహితుకంగా లేదని అన్నారు. ఈ విషయంపై సుప్రీంకోర్టులో వేసిన రివ్యూ పిటిషన్ లో వాస్తవ పరిస్థితులు వివరించాలని అదేవిధంగా అవసరమైన సవరణలు చేయాలని అన్నారు. టెట్ సిలబస్ కూడా అశాస్త్రీయంగా ఉందని, బోధించే సబ్జెక్టుకు సంబంధం లేని విషయాలపై పరీక్ష పెట్టడం సరికాదని అలాగే కేటగిరీల వారీగా ఉత్తీర్ణత మార్కుల శాతం కూడా చాలా ఎక్కువగా ఉందని వాటిని హేతుబతికరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వాలు వెంటనే సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరినీ ఎలాంటి ఆందోళనలకు గురి చేయకుండా టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిహెచ్ జిల్లా మరియు మండల బాధ్యులు బి నరసింహులు, జె మల్లేశం, ఎండి రఫత్ ఉమర్ సంపత్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ పీఎస్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ ఎం.డి. రహమాన్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22 / కొత్తగూడెం: డీఎస్పీ ఎం.డి. రహమాన్ 2025 నవంబర్ 22 శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.డీఎస్పీ ఎం.డి. రహమాన్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం, స్టేషన్‌లో నిర్వహించబడుతున్న ముఖ్యమైన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, కేసుల పురోగతి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోవడానికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సంబంధించిన పలు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలిముఖ్యంగా, త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించడానికి ఇప్పటి నుంచే పూర్తిగా సిద్ధపడి ఉండాలని టూ టౌన్ పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించిన భద్రతా ప్రణాళికలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ప్రతాప్, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే మా సంకల్పం

కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ యువతకు స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్, అప్ %–% స్కిల్లింగ్ పై ఫోకస్జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్‌లో మంత్రి శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :– విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్, అప్–స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ – 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్ ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ నిర్మాణ నాణ్యత తనకి



ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు ఎలిగేడు మండల కేంద్రం నుండి లాలపల్లి గ్రామానికి (2 కోట్ల 40 లక్షలతో) వేసిన బీటీ రోడ్ నిర్మాణాన్ని , ఇతర రోడ్లను స్థానిక మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, బి ఆర్ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు రోడ్ నిర్మాణ నాణ్యత పై ఇచ్చిన పిర్యాదుతో పంచాయతీరాజ్ ఎస్ ఈ నాయుడు అద్వర్యం లోపిఆర్ ఈఈ, డి ఈ, ఎ ఈలు తణికి చేశారు.రోడ్ వేసిన కొలతలు,నాణ్యత వివరాలు అంచనా కి అనుగుణంగా ఉన్నాయా అని తనికి చేసిపూర్తి వివరాలు ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు.



## గౌరవ జిల్లా కలెక్టర్ గారి అదేశముల మేరకు

–మల్దకల్ మండల విద్యాధికారి జి.సురేష్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల విద్యాశాఖాధికారి జి.సురేష్ సముదాయ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరేష్ సార్ తో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్వారము వెళ్ళి మధ్యాహ్న భోజనమును పరిశీలించి ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వంటసిబ్బందితోమాట్లాడడంజరిగింది.పాఠశాలకు సరఫరా అయ్యే మధ్యాహ్న భోజనమునకు సంబంధించి బియ్యము బాగా లేనట్లయితే వెంటనే అట్టి బియ్యమును తిరిగి గోదాము కు పంపించవలెనని ఏమైనా ఇబ్బందులు ఉంటే పై అధికారులకు తెలియజేయ వలెనని తెలపడం జరిగింది.ఎట్టి పరిస్థితు లలోనూ పాడై పోయిన లేదా పురు గులు ఉన్న బియ్యంతో వంట చేయ రాదని , శుభ్రమైన మైన (మంచి గా ఉన్న ) బియ్యమును మాత్రమే ఉప యోగించవలెనని వంటివారిని హెచ్చరించడం జరిగింది.దీనికి సంబంధించిన పూర్తి రిపోర్ట్ ను గౌరవ కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని తెలిజేయడము జరిగింది.మండలము లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజనము విషయ ములో తప్పని సరిగా జాగ్రత్తగా ఉంటూ మెనూ ప్రకారం శు భ్రమైన నాణ్యమైన భోజనమును విద్యార్థు లకు అందజేయాలని తెలియజే యడం జరిగింది ,లేనిచో నియమ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# 50% సీలింగ్ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో పాత్రుల దహనం చేసిన బీసీ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల్ పట్టణం శనివారం ఐబీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు 50 శాతం దాటద్దని ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందో జీవోను జీవో ప్రతులను దహనం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ సభ పేరుతో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి బీసీలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల కాలం అవుతున్న స్పష్టమైన వైఖరి లేకపోవడం బాధాకరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించిన పాపాన పోలేదు మభ్యపెట్టి మోసం చేయడం అవుతుంది అలాగే కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షపాతి అని చెప్పుకునే బిజెపి 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడంలో నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది ఈ రెండు పార్టీలు ధోరణిని విడనాడి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలను డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదు అలాగే బిజెపి వైఖరిని తీసి సమాజం ముందు ఎండగట్టి బిజెపిని బీసీ ల ముందు దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకన్న, శాఖ పూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, కర్రె లచ్చన్న, వేముల అశోక్, కీర్తి బిక్షపతి, మంచిర్ల సదానందం తన్నీరు భీమ్రావు తదితరులు పాల్గొన్నారు

## ఇందిర మహిళా చీరల పంపిణీ ఎమ్మెల్యే దొంతి చేతుల మీదుగా





ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పథకంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై అర్హులైన మహిళలందరికీ చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారుఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ చేస్తున్నామని నియోజకవర్గంలో చీరల పంపిణీ మొట్ట మొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేశామని తెలిపారురేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారుమహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారుప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారుపేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారుదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మహిళలు మహిళా సంఘాలు పాల్గొన్నారు

# తహసిల్దార్ మాకు న్యాయం చేయండి

చిట్టేడి సుమలత బోగారం మంజుల వినతి పత్రం అందజేత వలిగొండ నవంబర్ 22 ప్రజా గొంతుక ప్రతినిధి





వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో బై ఆ వన్ లో ప్రభుత్వ భూమి అసైన్మెంట్ మా పేరుమీద పట్టాగలిగి ఉన్నాము కానీ మా భూమిని గత కొన్ని సంవత్సరాల కబ్జా చేసి మమ్ములను భూమి మీదికి రాకుండా బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయాలని శనివారం తాసిల్దార్ దశరథకు చిట్టేది సుమలత ప్రతాపరెడ్డి భోగారం మంజుల కిష్టయ్య వినతి పత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం23 నవంబర్2025

# అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఐ హెచ్ ఆర్ సి రాయ బారిగా డాక్టర్ విజ్ఞాన్ నియామకం



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 22/ కొత్తగూడెం : జెనీవా/ఇండియా ప్రపంచ శాంతి మరియు మానవ హక్కుల కోసం కృషి చేస్తున్న సంస్థ, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్, జెనీవా ,ప్రముఖ సామాజిక కార్యకర్త మరియు మానవ హక్కుల న్యాయవాది అయిన డాక్టర్ కుందవరం రాజానందన్ విజ్ఞాన్ను తమ లిలిఅంతర్జాతీయ రాయబారి గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంస్థ 2003, డిసెంబర్ 24న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో స్థాపించబడింది. నియామకాన్ని ధృవీకరించిన సెక్రటరీ జనరల్‌శనివారం (నవంబర్ 22, 2025) విడుదల చేసిన అధికారిక లేఖలో, ఐ హెచ్ ఆర్ సి జెనీవా – యొక్క అంతర్జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ సైఫుల్ %×%. దిల్దార్ ఈ నియామకాన్ని అధికారికంగా ధృవీకరించారు. డాక్టర్ విజ్ఞాన్ యొక్క విశాలమైన కృషి మరియు మానవ హక్కుల పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించిన ఐ హెచ్ ఆర్ సి అంతర్జాతీయ అసెంబ్లీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. బడుగు వర్గాల అభ్యున్నతికి కృషిప్రస్తుతం ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న డాక్టర్ విజ్ఞాన్, కులం, మతం లేదా మతపరమైన వివక్షత లేకుండా అణగారిన వర్గాల కోసం చురుకుగా పనిచేస్తున్నారు. ఈ ముఖ్య బాధ్యతను స్వీకరించినందుకు డాక్టర్ విజ్ఞాన్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐ హెచ్ ఆర్ సి జెనీవా అంతర్జాతీయ రాయబారిగా నియమితుడవడం నాకు గౌరవంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి, న్యాయం మరియు మానవ హక్కుల కోసం మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ బృందంతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను," అని ఆయన అన్నారు. చట్టం ద్వారా పొందుపరచబడిన హక్కులు మరియు అధికారాలను సమర్థిస్తూ తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. తమ గొప్ప లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో డాక్టర్ విజ్ఞాన్ యొక్క నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

# ఆరోగ్యమస్తు అంటూ... పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ..

అవాబిల్ ఫౌండేషన్ మెగా శిబిరం రేపటి నుంచి శివగార్డెన్‌లోఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నారు%ౕ% 8 విభాగాల నిపుణులు సేవలుషాద్‌నగర్, నవంబర్ 22 (ప్రజా గొంతుక): ఖరీదు మీద పడి వైద్యం మానేస్తున్న పేదలకు ఆసరా%ౕ% అనారోగ్యంతో అల్లాడుతున్న వారికి ఉచితంగా చికిత్స%ౕ% "ఆరోగ్యమస్తు" అని ఆశీర్వదిస్తూ ముందుకు వచ్చింది అవాబిల్ ఫౌండేషన్. రేపు (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి నెహ్రూ కాలనీలోని శివగార్డెన్‌లో భారీ మెగా వైద్య శిబిరాన్ని



నిర్వహించనుంది. అనస్థీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ (పిల్లల వైద్యం), డెర్మటాలజీ (చర్మవ్యాధులు), డెంటల్ (బీడీఎస్), ఫిజియోథెరపీ%ౕ% ఈ 8 ప్రత్యేక విభాగాల నిపుణులు పేదలకు ఉచితంగా సేవలందించనున్నారు. శిబిరానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభోత్సవం నిర్వహిస్తారు. ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ హాఫీస్ అన్వర్, సయ్యద్ ఇర్ఫాన్, మహమ్మద్ సాదిక్, మహమ్మద్ నవాజ్, ఖాలేద్ ఖాన్, అజార్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ'వైద్యం ఇప్పుడు లక్షల రూపాయల ఖర్చు. పేదవాడు ఎక్కడికి పోతాడు? ఇలాంటి సమయంలో అవాబిల్ ఫౌండేషన్ లాంటి దాతలు ముందుకు వస్తేనే నిరుపేదలకు ఆసరా ఉంటుంది. వీరి సేవలు నిజంగా హృదయాన్ని తాకుతున్నాయి. ప్రభుత్వం తరపున కూడా ఇలాంటి కార్యక్రమాలకు అండగా నిలుస్తాం" అని హామీ ఇచ్చారు. నిర్వాహకులు కోరుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, రోజువారీ కూలీలు, రిక్షా కార్మికులు, ఆటో డ్రైవర్లు%ౕ% ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవాబిల్ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేకంగా కోరారు. రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగనుంది. ఎటువంటి ఫీజు, రిజిస్ట్రేషన్ ఛార్జీ లేదు%ౕ% కేవలం మీ ఆరోగ్యం కోసం మీరు రావడమే చాలు!



# మాజీ సర్పంచ్ నందిన్నె భీమరాయుడు మృతదేహానికి నివాళులు అర్పించిన

–బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మార్చురి లో వారి భౌతిక కాయాన్ని చూసి వారి మృతి పై విచారం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈసందర్బంగావారుమాట్లాడుతూ..నిష్పక్షపాతంగా విచారణ చేసి హత్య అయితే నిందితులను కఠినంగా శిక్షించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రహమాన్, కిరణ్, బీమన్న తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్ట.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు శనివారం రోజున మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ కుమార్ చేత పురోహితులు పుసాల నాగరాజు శర్మ విగ్రహ ప్రతిష్ట ఉదయం గం.11 లకు పాఠశాల ప్రాంగణం లోని విఘ్నేశ్వర మండపం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎ పి సి ఛైర్పర్సన్. ఎ గౌతమి, ఉపాధ్యాయులు శ జయప్రద, ఆరుణ, వెంకటేశ్వర్లు, రవిప్రసాద్, విద్యావాలంటీర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య.ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కార్డులకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య హాజరై మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ సర్కార్ శుక్రవారం నాలుగు లేబర్ కోడ్ల అమలుకు నోటివి కేషన్ జారీ చేసింది. కార్మిక హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)ను నవంబర్ 21, 2025 నుండి అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఇది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయమని పేర్కొన్నారు. తద్వారా కేంద్రం కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. ఆత్మనిర్భర్ పేరుతో మోడీ సర్కార్ బరితెగించి ఈ చర్యకు పూనుకున్నదని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2020 నుంచి 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె వరకు ఐదేండ్లపాటు సమ్మెలు, పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. అయినా కోట్లాది మంది కార్మికుల నిరసనలను కేంద్రం పరిగణలోకి తీసుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఉన్నదని మరో సారి రుజువు చేసుకున్నదని గుర్తు చేశారు. లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడంతో యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, వేగోల శంకర్ గౌడ్, చందు, అనిల్, సది, రాజు, రాము, లక్ష్మణ్, తిరుపతి, శీను, వెంకటస్వామి, అశోక్, కృష్ణ, వసంత్, మల్లేష్, నారాయణ, సతీష్, శంకర్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, మహేష్, రాజయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ సర్పంచ్ అంత్యక్రియలో ఉద్రిక్తత

మృతికి కారణమైన వారిని శిక్షించాలంటూ ఆందోళనలురైస్ మిల్ పై దాడికి యత్నించిన మృతుని బంధువులుదాడిని అడ్డుకున్న పోలీసులు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం జాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమ రాయుడు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ శనివారం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులు, బందువులు.



పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం మృతదేహం నందిన్నె గ్రామానికి చేరుకోగ మృతుని కుటుంబసభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో జాతీయ రహదారిపై.. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో కోపాద్రిక్తులైన గ్రామస్తులు రైస్‌మిల్లుపైదాడికి యత్నించారు. ముందస్తుగానే సమాచారం అందుకున్న గద్వాల పోలీసులు భారీ బందోబస్తు పెట్టగా..రైస్ మిల్లు దాడిని అడ్డుకోవ డానికి యత్నించారు. ఆందోళన కారులను చెదరగొట్టి పోలీసులు పరిస్థితి అదుపులోకి తీసుకవ్చేందుకు ప్రయత్నించారు.

# సారూ.. నీటికొరత తీర్చండి

అంగడి బజార్ కిందిగేరిలో నీళ్ల కోసం గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు. మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రజలు పానీ కోసం పరేషాన్



పడుతున్నారని మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్,కిందిగేరిలో నీళ్ల సమస్య కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పరిధిలో గత 2,3 రోజులుగా ప్రతిరోజు ఉదయం నీళ్ల కోసం ఎదురు చూడడం జరుగుతుంది. అటు మిషన్ భగీరథ వాటర్ రాకపోవడంతో కొన్ని ఏరియాలో సింగల్ ఫ్లేస్ మోటర్స్ కాలీపోవడం జరిగింది. 1) పీర్ల దగ్గర సింగిల్ ఫ్లస్ మోటర్(2) కళ్ళు డిప్పు దగ్గర ఉన్నటువంటి మోటార్స్ కూడా కాలిపోవడం వల్ల చాలామంది నీళ్ల కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి సింగిల్ ఫ్లస్ మోటార్స్ రిపేర్ చేస్తే ఈ యొక్క సమస్య నుంచి ప్రాబ్లం సాల్వ్ అవుతుందని సూచించారు. ఈ యొక్క సమస్యను అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోగలరని కోరినారు.

# ప్రభుత్వఆసుపత్రికాంట్రాక్టు కార్మికుల ధర్నా కు తరలిరండి..కడారి సునీల్.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపెల్లి జిల్లాలో గోదావరిఖని, మంథని, పెద్దపల్లి ,సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శానిటేషన్, సెక్యూరిటీ,ఎక్స్రేరే, డార్క్ రూమ్, పేషంట్ కేర్,తదితర కాంట్రాక్టు కార్మికులు డిసెంబర్ 1న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తరలి రావాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. సునీల్ కార్మికులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 నుండి 4 తేదీ వరకు ఆసుపత్రుల ముందు నిరసన కార్యక్రమాలు డిసెంబర్ 5న అన్ని ఆసుపత్రుల్లో మెరుపు సమ్మె చేపట్టడం జరుగుతుందని అన్నారు . గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కనీస వేతనాలు,టెండర్ కాలపరిమితి, అయిపోయిన ఎక్స్టెన్షన్ టెండర్ కొనసాగింపు విధానం రద్దు,ప్రతినెలా ఒకటవ తేదీలో ట్రెజరీల ద్వారా కార్మికుల బ్యాంకు ఖాతాలో 26 వేల వేతనం చెల్లించాలని, ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంవత్సరానికి 8.33 శాతం బోనస్ చెల్లించాలని, తదితర సమస్యల పరిష్కారం కై డిసెంబర్ 1న పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తరలి రావాలని కడారి సునీల్ కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల యూనియన్ జండాలకు అతీతంగా జరిగే ఈ ధర్నాకు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులు అందరూ పాల్గొని ఐక్యత హక్కులు సాధనకై ముందుకు రావాలని కడారి. సునీల్ పిలుపునిచ్చారు.





# కేంద్ర లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ ఉప సంహరించుకోవాలి సీఐటీయు

బాలానగర్ నవంబర్ 22 ( ప్రజా గొంతుక )బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం లోని బాలానగర్ చౌరస్తా లో 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని 4కోడ్ ల పత్రాలను దగ్నం చేసారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ...దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు,ఆందోళనలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోయాయని ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిందని,బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందని,దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020),సామాజిక భద్రతా కోడ్ (2020),వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. న్యూఢిల్లీ 2020లో పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాలకు చెందిన నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకొచ్చాం. స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక,ప్రగతిశీల కార్మిక సంస్కరణల్లో ఇది ఒకటి. ఈ కోడ్‌లు మన కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తూ,ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సులభతరం చేస్తూ,ప్రగతి బాటన నడుస్తాయి"అంటూ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా కూడా ఈ కోడ్‌లను సమర్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ కోడ్‌ల లక్ష్యం 2047 నాటికి భారత దేశాన్ని సంపన్న దేశంగా ఆవిర్భవింప చేయడమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయనీ రాసుకొచ్చారు. ఈ నిర్ణయాన్ని జాతీయ కార్మిక సంఘాలు,కార్మికరంగ నిపుణులు,ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం,ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లేష్, శ్రీనివాస్, వినోద్, లక్ష్మి, వనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కార్పొరేటర్ దేవేందర్ రెడ్డినీ కలిసిన కలర్స్ థీమ్స్ పార్క్ క్లబ్ సభ్యులు



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ నందు కలర్స్ థీమ్ పార్క్ లో వాకర్స్ క్లబ్ సభ్యులు థీమ్ పార్క్లో క్రీడా సదుపాయాలను మెరుగుపరచాలనీ కోరుతూ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని వార్డ్ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగినది .అలాగేథీమ్ పార్కులో పనికిరాకుండా నిరుపయోగంగా ఉన్నటువంటి షటిల్ కోర్ట్ లో బ్యాడ్మింటన్, పోల్స్, నెట్లు ఏర్పాటు ఏర్పాటుచేసి కలర్ థీమ్స్ పార్కుకు మరింత కలర్ ఫుల్ గా ఉండే విధంగా సహకరించాలని కోరుతూ కమిటీ సభ్యులు మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిని కలవడం జరిగినది. అనంతరం కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మరింత కలర్ చేయకూర్చే విధంగా అన్ని రకాల సదుపాయాలుఇతర క్రీడా సామగ్రి , జిమ్ పరికరాలను కూడా తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కలర్స్ థీమ్ పార్క్ వాకర్స్ క్లబ్ సభ్యులు పైళ్ల ప్రవీణ్, శ్రీనివాస్ దేవ్, భూమండ్ల శ్రీశైలం, మెండ రఘు, చిగుళ్ల మల్లేష్, రాపోలు శ్రీనివాస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది

# స్థానిక ఎన్నికల మరియు సైబర్ క్రైమ్ పైన అవగాహన సదస్సు





జగిత్యాల జిల్లా నవంబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగదాముని పల్లె గ్రామంలో సైబర్ నేరాలపై మరియు స్థానిక ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరుగు పలు విధాల గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ అయిన తర్వాత తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను, సూచనలను తెలియజేశారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్, యాప్స్ ఫైల్స్ ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫొటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియజేశారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1930 కు ఫోను చేయవలెను లేదా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయవలెను తెలిపారు ఎన్నికల సమయంలో సామాజిక మాధ్యమా లను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు.అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ప్రతి ఒక్కరూ పోలీసులకు,అధికారులకు సహకరించాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్ మరియు లక్ష్మణ్ కానిస్టేబుల్ గ్రామస్తులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరల పంపిణీ



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతి పథకంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారుమహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ , ఇందిరమ్మ చీరల మండల స్పెషల్ ఆఫీసర్ బరుగు శ్రీనివాస్, ఏపీఎం కిరణ్ కుమార్, కార్యదర్శి సదానందం, మండల సమాఖ్య అధ్యక్షులు రజిత, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు బక్కిఅశోక్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షు లు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య ,బొమ్మెరాబోయిన రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, కక్కెర్ల నాగయ్య, సారంగపాణి, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అన్వర్, మొహమ్మద్ ఆఫ్జల్, ఇదునూరి ప్రభాకర్, లైశెట్టి వినయ్, తాళ్లపెల్లి చెన్న కేశవులు, బూర్గు కొమురయ్య, దూదిమెట్ల రాజమౌళి రావుల రాజు మహిళ, సంఘ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ




జగిత్యాల జిల్లా నవంబర్ 22 ప్రజా గొంతుక. న్యూస్ జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ శనివారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేయడం జరిగింది.

# అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే వేడుకలు



జగిత్యాల జిల్లా నవంబర్ 22 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్-1 అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ జానకి ఆదేశాల మేరకు ఈసీసీఈ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ స్వప్న మాట్లాడుతూ సున్నా నుండి 6. సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్యం, సంరక్షణ, పోషణ, భద్రత మరియు విద్యను అందిస్తూ వారి శారీరక, మానసిక, భావోద్వేగా మరియు వారి అభివృద్ధిని ప్రోత్సహిస్తామని అన్నారు. పిల్లలు ఇది వరకు నేర్చుకున్న విద్యను తల్లుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా లక్ష్మి విద్యార్థిని, విద్యార్థులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు



# టి యు డబ్ల్యు జే (ఐ జే యు)-జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా ధర్నాసి బాలరాజు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కల్లూరు మండలం ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాస్ బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా , మరియు జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, కే రామనారాయణ, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మైసా పాపారావులు పూల మొక్కలతో బాలరాజును అభినందించారు.

# టైమ్ పాఠశాలలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి అండర్ 17 బాల, బాలికల నెట్‌బాల్ పోటీలు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా:నవంబర్:22నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా టైమ్ స్కూల్లో నెట్‌బాల్ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించబడినాయి. తెలంగాణ రాష్ట్ర అంతర్‌జిల్లా స్థాయి అండర్%-%17 బాలురు మరియు బాలికల విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో ఉత్తేజంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.స్కూల్ మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు చూపిన క్రీడాస్ఫూర్తి, జట్టు భావం, క్రమశిక్షణ అన్నవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి మ్యాచ్‌లో విద్యార్థుల ప్రదర్శన ప్ర?క్షకుల ప్రశంసలను అందుకుంది.కార్యక్రమానికి బాధ్యత వహిస్తూ పాఠశాల యాజమాన్యంలోని డైరెక్టర్లుమందా నరేందర్ రెడ్డి మరియు కత్తి కోటి రెడ్డి స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించి, పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. వారు విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రశంసిస్తూ, టైమ్ స్కూల్ క్రీడా రంగంలో రాష్ట్రస్థాయిలో మరింత శోభ పెంచాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారునల్గొండ జిల్లా ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి శ్రీ మతి విమల ఎంఈఓ అనుముల మండలం గుండా కృష్ణమూర్తి హాలియా ఎస్ ఐ శ్రీ సాయి ప్రశాంత్ హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ వ్యాయామ ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు,ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల్లో పెరుగుతున్న క్రీడా ప్రతిభ పట్ల ప్రధాన అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. నెట్‌బాల్ వంటి ఆటలు విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తాయని వారు పేర్కొన్నారు.ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ శారీరక విద్యా ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర%-%జాతీయ స్థాయిలో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పోట్రు పుష్పవతి గారికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కల్లూరు మండలం యర్రబోయినపల్లి గ్రామానికి చెందినపోట్రు పుష్పవతి గారు ఈ రోజు ఉదయం అనారోగ్యంతో పరమపదించారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలక రామారావు, మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.కామ్రేడ్ ముంత మల్లయ్య గారికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో కామ్రేడ్ ముంత మల్లయ్య గారి దశదివ కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలక రామారావు, మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని సన్మానించిన పోలిరెడ్డి వెంకటేశ్వరరావు(పీవీ)..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు నూతన కమిటీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిష్టను పెంచాలి.. పీవీకి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ ప్రతినిధులు.. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఖమ్మంజిల్లాకు చెందిన ప్రముఖ మిర్చి వ్యాపారి పోలిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఖమ్మంలో సన్మాన సభ నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు, ప్రధాన కార్యదర్శి జీవై నరేష్, కోశాధికారి తల్లాడ రమేష్ లను సన్మానించారు. మిర్చి శాఖ అధ్యక్షులుగా మెంతుల శ్రీశైలం (ఎంఎస్), కార్యదర్శిగా ఎడ్లపల్లి సతీష్ (వైఎస్) శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. వారితోపాటు కోల్డ్ స్టోరేజ్ శాఖ అధ్యక్షులుగా గీతా వెంకన్న, మిర్చిశాఖ ఈసీ మెంబర్లు పర్వతనేని నరేందర్, ఉపేందర్, సెంట్రల్ ఈసీ మెంబర్ రాయపూడి రవికుమార్, దిగుమతి శాఖ ఈసీ మెంబర్ సారిక పాపారావును సన్మానించారు. అనంతరం పివి మాట్లాడుతూ నూతన కమిటీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు పోలిరెడ్డి వెంకటేశ్వరావును వారు ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగలి నాగరాజు, పాయల నాగేశ్వరరావు, ముత్యం ఉప్పలరావు, కేవీ చారి, బాలు వీరా రావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, రంగా జనార్దన్, ముళ్ళపాటి సీతారాములు, పెరుగొండ రామారావు, గణేష్, పుల్లారావు, తోట వెంకటేశ్వరరావు, రాజేష్, రాము, బండారు శ్రీను, పాషా, పట్టణ ప్రముఖులు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం

బీజేపీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:వికారాబాద్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజా సమస్యలపై బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అవుతున్న గ్రామాలు మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా మురుగు కాలువలతో,నీటి సమస్యలతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యేలు వాళ్ల సొంత అభివృద్ధియే ద్యేయంగా ముందుకు సాగుతురని అన్నారు.అటు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి,ఓట్లు వెపించుకొని ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో కూడా జాప్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిధులను గ్రామాలకు రాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిందని చెప్పుకుంటున్నారని అన్నారు.ఈ చర్య ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా నిరసనలు,ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్,రమేష్, బీజేపీ పరిగి ఇంచార్జ్ మారుతి కిరణ్,వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నందు,కృష్ణ,భద్రేశ్వర్, నరోత్తం,శ్రీలత,సూచరిత,స్థానిక పట్టణ అధ్యక్షురాలు యాష్మీ శిరీష, కేశవులు,అసెంబ్లీ కన్వీనర్ లు, జిల్లా నాయకులు,అన్ని మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం23 నవంబర్2025

# సంబరాలే కాదు గ్యారంటీ హామీలను అమలు చేయాలి



24 న జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా జయప్రదం చేయండి మాస్ లైన్ జాతీయ నాయకులు కెచ్చల రంగారెడ్డి ప్రజాగొంతుక నవంబర్ 22 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధిఅశ్వారావుపేట:సంబురాలే కాదు గ్యారెంటీ హామీలను అమలు చేయాలి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకుడు కచ్చెల రంగారెడ్డి అన్నారు.అశ్వరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈనెల 24 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నా కార్యక్రమం సందర్భంగా ముద్రించిన కరపత్రను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ.ఈ నెల 24 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకులు కెచ్చల రంగారెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.ఆరు గ్యారంటీల హామీతో పాటు,అనేక వాగ్దానాలు చేసి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటి ముచ్చటగా మూడో ఏట ప్రవేశించే సందర్భాన డిశంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నదని,సంబరాలు అంబరాన్ని తాకొచ్చేమో! కానీ ప్రజల బతుకులు మాత్రం మారలేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలు అమలు కాలేదని,గ్యారంటీలకు వారంటు లేకపోతే ఎలా అని వారి ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్లు,ఆడ బిడ్డలకు 2500 రూ.లు,వృద్ధాప్య,వితంతువుల పెన్షన్లను 4000కు పెంచడం,వికలాంగుల 3 వేల నుండి 6 వేల రూపాయల పెంపు,రైతు రుణాల రద్దు,ఆటో కార్మికులకు,వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేల రూ.ల జీవన భృతి,నిరుద్యోగులకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి,పంటలకు బోనస్ సకాలంలో చెల్లించడం ఇవన్నీ అమలుకు నోచుకోలేదన్నారు.అకాల వర్షాలతో పత్తి,వరి,మొక్కజొన్న,సోయా తదితర పంటలు తడిసి పోయాయయని,అసలే దిగుబడి తక్కువ,పైగా పత్తిని సీసీఐ కొనుగోలు చేయడానికి రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నదని, పత్తి నల్లబడిందని,తేమ శాతం ఎక్కువ వుందని కొనుగోలు నిరాకరిస్తున్నారని,ఇదంతా రైతును మార్కెట్లో తక్కువగా అమ్ముకునేలా చేయడానికేనని,ఆ తరువాత సీసీఐ అధికారులు దళారులతో కుమ్మక్కై భాగం పంచుకుంటారని,సీసీఐ కొనుగోళ్ళు ఆలస్యంగా ఆరంభించడమే అన్యాయమని,పైగా కేంద్ర ప్రభుత్వం అమెరికా ఆంక్షలకు తలొగ్గి మన మార్కెట్లోకి అమెరికా పత్తి దిగుమతులపై వున్న 11 శాతం సుంకాలను డిసెంబర్ వరకు ఎత్తి వేసిందని,మన పత్తికి రేటు రాకుండా చేసి,అమెరికా పత్తిని దిగుమతి చేసుకోవడం రైతాంగానికి ఎద్రోహం చేయడమేనన్నారు.అలానే తడిసిన అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,నిర్మాణంలో వున్న వాటి బిల్లులను సకాలంలో అందించాలని,వికలాంగులకు 3 వేల రూపాయల నుండి 6 వేల రూపాయలకు పెంచాలని,వృద్ధాప్య పెన్షన్లు, వితంతువులకూ, ఒంటరి మహిళల పెన్షన్లను 2 వేల నుండి 4,000 రూ లకు పెంచాలని,అర్హులైన కొత్త వారికి పెన్షన్లు మంజూరు చేయాలని,రేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఫీజు రీఎంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ వెంటనే మంజూరు చేయాలని ఇంకా అనేక డిమాండ్లతో ఈనెల 24 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని,ఈ ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్,సత్యం,గంగ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కోరపల్లిలో ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలు ప్రతి ఆడబిడ్డకు పంపిణీ చేయడం జరిగిందివిలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ వి.వో.ఏ లు నల్లగాశ సునీత తాటి కంటి వినోద మరియు కాంగ్రెస్ పార్టీ మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డల అందరికీ చీరలు పంచాలని తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని శ్రీనివాస్ గౌడ్ గారు పేర్కొన్నారు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని డిసెంబర్ 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ మహిళా సమైక్య ద్వారా ప్రతి ఆడబిడ్డకు చీరలు అందిస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఇప్పటికే మహిళలకు రూపాయలు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించారని గుర్తు చేశారు ఉచిత బస్సు ప్రయాణం సన్నబియ్యం విద్యుత్ రూపాయలు 500 గ్యాస్ సిలిండర్ సహా సోలార్ పవర్ ఆర్టీసీ బస్సులు పెట్రోల్ బంకులు ఇలా ప్రభుత్వ%శీ% మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాల్లో భాగస్వామ్యం చేస్తుందని మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అందరూ పాల్గొన్నారు

# ఉన్నత స్థాయికి ఎదిగిన సేవాభావం

## కలిగి ఉండాలి - అదనపు ఎస్పీ మహేందర్




ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 22) జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొన్న ఎస్పీ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ శిబిరానికి ముందు, శిబిరం తర్వాత మీలోని ప్రవర్తన మారిందని తాను మాట్లాడుతూ మీరు ఉన్నత స్థాయికి వెళ్ళినా సేవా లక్షణం కలిగినప్పుడే జీవితంలో తృప్తి పొందగలమని ఈ క్యాంపు వాలంటీర్ల యొక్క పరివర్తనను, క్రమశిక్షణను, అంకిత భావాన్ని పెంపొందింపజేస్తాయని అన్నారు.ప్రారంభం కంటే గొప్ప ముగింపు ముఖ్యం- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవిఆదివారం నాడు ప్రారంభించిన ఈ క్యాంపు ఈరోజు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ క్యాంపు ప్రారంభం నుండే వాలంటీర్లు గ్రామ సర్వే, శ్రమదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరం, అనేక అవగాహన కార్యకలాపాల ద్వారా ఈ క్యాంపును అద్భుతంగా ముగించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు మీ భవిష్యత్తులో ఉపయోగపడతాయి.మా గ్రామంలో మార్పుకు నాంది పలికారు- ప్రశాంత్ రెడ్డిఈ వారం రోజుల పాటు మీరు చేసిన కార్యక్రమాల ద్వారా మా ప్రజలను పరిశుభ్రత వైపు, విజ్ఞానం వైపు, ఆరోగ్యం వైపు ఆలోచింపజేసారు. మూఢనమ్మకాలను విడనాడారు. మీ ఈ సేవకు గానూ మా గ్రామాన్ని ఎంచుకున్నందుకు ఎన్ఎస్ఎస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అందరికీ ఏఎస్పీ, డిఐఈఓ లు సర్టిఫికెట్ లు అందజేశారు అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్, తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం ......ఎస్ ఎఫ్ ఐ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:22 హాలియా త్రివేణి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వెన్షన్ నాగార్జునసాగర్ డివిజన్ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆకారపు నరేష్మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు అకారపు నరేష్ మాట్లాడుతూలిభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ హాలియా డివిజన్ గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించి అనంతరం మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళల పై హత్యచారాలు రోజు రోజు కి పెరిగి పోతున్నాయి అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు సంక్షేమ హాస్టల్ వసతివి హాల్లో ఉన్న విద్యార్థినిలకు నేర్పించండి ప్రభుత్వాన్ని కోరారు వారికి అండగా ఉంటూనే ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్ధం కాపాడుకుందాం స్కూటీల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహాలలో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు విధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైంది కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాశయ్య కరుణ చేయడం సరికాదన్నారు అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీ 19మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా ఎం ,పరిమళ జిల్లా కో కన్వీనర్ గా భవాని సహస్ర వర్షిత నవ్య మాధవి శ్రావణి శ్రీలత సంధ్య అనిత శ్రీ సాయి లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ చందన సిరి అస్మిత సింధు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించినరఘుకుఘనంగాసన్మానం

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజుఇటీవల భూటాన్ దేశ రాజధాని థింపు లో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో భారత దేశం తరఫున 35 సంవత్సరాల విభాగంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు భారతదేశ తరపున పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి దేశానికి స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా శనివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మాజీ జాతీయ హాకీ క్రీడాకారులు , మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఆయన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రఘును ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు క్రీడలు కలల రంగాలలో రాణించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు, గత ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేకమైన బడ్జెట్ ని కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించారని అన్నారు, ఏ విధంగా నాడు పాలిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా క్రీడాకారులకు చేయూతనందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.నాటి నుండి నేటి వరకు క్రీడలకు పుట్టినిల్లుగా జమ్మికుంట క్రీడాకారులు క్రీడా రంగాలలో అంచలంచలుగా ఎదుగుతూ జమ్మికుంట గడ్డకు గొప్ప ఖ్యాతిని తీసుకువస్తున్నారని కొనియాడారు. యువత చెడు వ్యసనాలకు మద్యం ధూమపానం గంజాయి డ్రగ్స్ లాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాలలో సత్ప్రవర్తనలతో ఎదుగుతూ తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలను నిజం చేసే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) రామ్ రాజబాబు, ఎగిత అశోక్ సమ్మయ్య, శ్రీనివాస్, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు మారపల్లి మొగిలయ్య,జయ భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ప్రతాపరెడ్డి, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్, న్యాయవాదులు నక్క సత్యం పవన్ కుమార్, కనుకం తిరుపతి, డాక్టర్ తిరుపతి, పాక సతీష్, పాస్టర్ జాషువ, రావుల లింగారెడ్డి, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చీరలు మరియు క్యారేజీ(లంచ్)

# బ్యాగులను పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.......

నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:22 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామంలోని కోలాట మహిళలు మరియు తాజా మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని శాలువాతో ఘనంగా సత్కరించిన కోలాట మహిళలు మరియు గ్రామ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి.వీరితో పాటు ఈ కార్యక్రమంలో అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,బీరెల్లి విజయలక్ష్మి, శ్రీధర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యుడు బ్రహ్మం, శ్రీను ముదిరాజ్, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం,అయ్యప్ప స్వాములు, భక్తులు,గ్రామ పెద్దలు మరియు కోలాట మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# పేద కుటుంబానికి రూ.50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



11వ వార్డు సాతం లలితకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో సాయంమాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్ చేతుల మీదుగా ప్రదానంషాద్‌నగర్, నవంబర్ 22 (ప్రజా గొంతుక ప్రతినిధి):ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ%ౌ% ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. మున్సిపాలిటీ 11వ వార్డుకు చెందిన సాతం లలిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.50,000 చెక్కునుఅందజేశారు.ఎమ్మెల్సీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారురాలు సాతం లలితకు ఈ చెక్కు అందించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు ఈ ఆర్థిక సహాయం వెంటనే మంజూరు కావడం లబ్ధిదారుల కుటుంబానికి పెన్నిధిగా మారింది.సీఎంఆర్ఎఫ్ సాయం అందినందుకు సాతం లలిత కుటుంబం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి, మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపింది.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్, పిల్లి శేఖర్, బిలాల్, రాంచందర్, దినేష్, మల్లేష్, పిల్లి సాయి కుమార్, అంతారం పాండు, జడల మోహన్, జడల శేఖర్, ప్రశాంత్, ప్రవీణ్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే విజయరమణ రావు గృహప్రవేశం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రానికి చెందిన క్యాతం అనుశ్రీ%-%సంతోష్ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో తమ గృహనిర్మాణాన్ని పూర్తిచేసుకున్నారు. శనివారం జరిగిన కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు హాజరై గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, “ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నిజమవుతోంది. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం” అని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్‌రూం పేరుతో పేదల్ని మోసం చేశారని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు న్యాయం జరుగుతోందని, ప్రతి అర్హుడికి సొంతింటి భరోసా కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుగిరవేనశ్రీనివాస్‌యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు కోరపల్లి గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికుడు శ్రీ దొగ్గల లచ్చయ్య గారు అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందడం జరిగింది కావున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఆత్మకు శాంతి చేకూరాలని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్ గారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్, ఏక్ లింగయ్య, పుల్లూరి రాములు, పుల్లూరి లింగయ్య ,ఇల్లందుల చందు, ఇంజం అంకుస్,అంకుష్ రాజు, రాజయ్య మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ

ఎమ్మెల్యే జారెప్రజా గొంతుక నవంబర్ 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిదమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి దమ్మపేట మండలంలో ఎంపీటీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.ప్రతి మహిళకు గౌరవం దక్కాలానే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు.గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) కొయ్యలగూడెం జెడ్పిఎచ్చెస్ ఎస్ఎస్సి 2012-13 బ్యాచ్‌చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఎర్రగుంట లింగస్వామి ఇటీవల అనారోగ్య సమస్య వల్ల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడం వల్ల తన స్నేహితుడు ఉన్నప్పుడే కాదు లేనప్పుడు కూడా ఆపదలో ఆదుకుంటామని తన పెద్దకర్మ కార్యక్రమానికి సరిపడా సరుకులు అందజేసి ఆ కుటుంబానికి మేము ఉన్నామని ధైర్యం చెప్పి భరోసా ఇవ్వడం జరిగిందని గట్టు సాయి సుందర్ మిత్ర బృందం తెలిపారు.ఆపదలో తోటి మిత్రునికి జరిగిన సంఘటన చూసి చెలించి పోయారు.తన తోటి మిత్రునికి చేసిన సహాన్ని చూసిన వారు వారిని అభినందించారు.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు





(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.... వందేమాతరం జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, తెలంగాణ భారతీయ జనతా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహేశ్వరం నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండల అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ..“వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణనిచ్చిన మహోగ్ర గీతం అని 150 ఏళ్ల తర్వాత కూడా అదే స్ఫూర్తిని నేటి యువతలో నింపే శక్తి దీనిలో ఉందని కొనియాడారు. జాతీయత, దేశభక్తి భావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది,” అని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను, పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మునావత్ దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆపన్నహస్తం."మండల

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇప్ప నిషికాంత్ రెడ్డి"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్22::మద్దూరు::మండలంలోని గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన కృష్ణమూర్తి ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మర్మామల గ్రామానికి చెందిన "ఇప్ప నిషికాంత్ రెడ్డి" శనివారం మృతుని నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మృతుని కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి బాలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం, మండల యూత్ నాయకులు పుల్లూరి రాజు, మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## గుంపుల గ్రామంలో చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం గుంపుల గ్రామంలో కూలిపోయిన చెక్‌డ్యామ్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలిపారు%ొ% "కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం భూగర్భ జలాలను పెంపొందించేందుకు మానేరు నదిపై దాదాపు 23 చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. గుంపుల%-%శంభునిపల్లి గ్రామాల మధ్య నిర్మించిన ఈ చెక్‌డ్యామ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలకు సాగు నీటి కొరత లేకుండా రైతులు సౌకర్యంగా పంటలు పండిస్తున్నారు" అన్నారు. అయితే ఈ చెక్‌డ్యామ్‌ను కొంతమంది దురుద్దేశపూర్వకంగా పేల్చివేసినట్లుగా కనిపిస్తున్నదని, ఇది ఇసుక మాఫియా పని కావచ్చని మండిపడ్డారు. వేలాదిమందికి ఉపయోగపడే ప్రజా ఆస్తిని స్వార్థపరుల ప్రయోజనాల కోసం ధ్వంసం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని నేరగాళ్లను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజల కోరికను దృష్టిలో ఉంచుకుని కూల్చివేసిన ఈ చెక్‌డ్యామ్‌ను ప్రభుత్వం వెంటనే పునర్నిర్మించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలు పంపిణీ

### కార్యక్రమానికిఅందరూ ఆహ్వానితులే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/22 తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఆడబిడ్డలకు ఉచితం గా పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం అశ్వాపురం మండల కేంద్రం లో గల ఎస్ కే టి.ఫంక్షన్ హాల్లో ఆదివారం.మధ్యాహ్నం.. 2 గ.లకు మన ప్రియతమా నేత ప్రజానాయకుడు పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే గారు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం కలదు. కావున కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మీఓరుగంటి బిక్షమయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశ్వాపురం

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు

### అంబరిపేట విద్యార్థిని చింత చరణ్య ఎంపిక



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కథలాపూర్. మండలంలోని అంబరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆటల్లో చదువుల్లో ఎంతో చెరువుగా ముందుకు సాగుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు 69వ ఎస్ జి ఎఫ్ 2025,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖో -ఖో పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల లో ఘనంగా ప్రారంభించారు, ఇందులో భాగంగా అండర్ 17బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబారిపేట విద్యార్థిని చింత శరణ్య అద్భుతంగా రాణించి, జగిత్యాల జిల్లా ఖోఖో టీం ను మొదటి స్థానంలో నిలపడమే కాకుండా ఈనెల 23,24,25 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ జి రాజేష్ తెలిపారు, ఈసందర్భంగా చింత శరణ్య కు జిల్లా పారిషత్ ఉన్నంత పాఠశాల అంబారిపేట ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ రావు ఉపాధ్యాయబృందం మరియు గ్రామస్తులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, జాతీయస్థాయిలో ఆడటమే లక్ష్యంగా సాధన ఇవ్వడం జరుగుతుంది అని పీడీ రాజేష్ తెలిపారు.



## ఉద్యమ నేత భూపాల్ రెడ్డికి శ్రద్ధాంజలి

గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ ప్రాంతం లో మార్సిస్టు పార్టీ నిర్మాత కందాల రంగారెడ్డి ఉద్యమ వారసుడు చౌటుప్పల ఉద్యమ నేత భూపాల్ రెడ్డి కి సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. యువజన సంఘం నాయకుడిగా ,ఉమ్మడి జిల్లా రైతు సంఘం నేతగా, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, ఎంపీటీసీగా ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీతగా చౌటుప్పల్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ఈ ప్రాంతంలో చిరస్థాయి నాయకుడిగా నిలిచిన భూపాల్ రెడ్డికి మున్సిపల్ కమిటీ ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. చౌటుప్పల్ సర్పంచ్ గా ఉన్న కాలంలో పార్టీలకు అతీతంగా చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కరించడానికి భూపాల్ అన్న దిక్కే నిలిచేవాడు. అనేక ఉద్యమాల్లో ముందుండి నడిపించిన నాయకుడు భూపాల్ రెడ్డి అని అన్నారు. భౌతికంగా దూరమైన మీ సేవలు,మీ పోరాట స్ఫూర్తి ,మీరు వేసిన ఉద్యమ బాటలు మీ ఆశయ సాధన కోసం పని చేస్తామని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,అవ్వాలి రామేశ్వరి, సీనియర్ నాయకులు బండారు నరసింహ బత్తుల దాసు,గోపగోని లక్ష్మణ్,దండా అరుణ్ కుమార్,ఉష్కాగుల శ్రీను,పర్ని ధర్మారెడ్డి,బొడ్డు అంజిరెడ్డి కంద గట్ల ఆనంద్, తూర్పునూరి మల్లేశం, చికూరు ఈ దయ,సిల్వర్ జంగయ్య మోగుదాల రాములు ,కృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం23 నవంబర్2025

# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు



– స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.– రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ.– గతంలో కంటే మెరుగ్గా ఇందిరమ్మ చీరల పంపిణీ..– ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ కు భయం పట్టుకుంది.– కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చావో చర్చకు సిద్ధమా?– సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.– మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం హిందుత్వమా?.బండికి సూటి ప్రశ్న వేసిన ప్రణవ్?జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,అందుకే హుజూరాబాద్ పరువు తీస్తున్నాడు.ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు.మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని,అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛి కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు.ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి..ప్రణవ్..బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు.రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు.ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు.ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం,ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది..ప్రణవ్..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు.కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

# చెక్ డ్యాముల కూల్చివేత పై రైతులు ఆగ్రహం



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో చెక్ డ్యామ్ కూల్చివేత ఘటనపై స్థానికులు, రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ నిర్మాణం పై దాడి చేసి కూల్చి వేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్య కేవలం సాధారణ విధ్వంసం కాదని దీని వెనుక కుట్ర కోణం దాగి ఉందని అది కూడా బలమైన ఇసుక మాఫియా పనేనని స్థానిక రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.తనుగుల వాగులో కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల కోసమే ఈ అమానుష చర్యకు పాల్పడి ఉంటారని స్థానిక ప్రజల్లో బలమైన చర్చ నడుస్తోంది. ఈ చెక్ డ్యామ్ ఉండటం వలన నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వకాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఈ అడ్డంకిని తొలగించుకునేందుకే కోట్ల రూపాయల వ్యాపారం చేసే ఇసుక మాఫియా ముఠా ఈ కుట్రపూరిత చర్యకు పాల్పడి ఉంటుందని రైతులు గొంతెత్తి చెబుతున్నారు. స్థానికుల ఆందోళన.. గతంలో విలాసాగర్ చెక్ డ్యాం విషయంలోనూ ఇదే తరహా ఘటన జరిగిందని గుర్తు చేసుకున్నారు. “ఇలాగే చేసుకుంటూ పోతే, మానేరు వాగుపై చెక్ డ్యామ్లు ఉండే పరిస్థితి లేదన్న భయం కలుగుతోందని, దీని వెనుక ఉన్న పెద్ద తలకాయలను బయటపెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని” ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ చెక్ డ్యామ్ కూల్చివేతతో తనుగుల, శంబునిపల్లి, వావిలాల, గుంపుల, పాపక్కపల్లె, నాగారం, మీర్జంపేట, పోచంపల్లి వంటి పలు గ్రామాల రైతులకు సాగునీరు అందే మార్గం మూసుకుపోయింది. వేల ఎకరాల పంట పొలాలకు నీరందే కీలకమైన వనరును కూల్చివేయడం వెనుక రైతాంగాన్ని నిస్సత్తువకు గురిచేసే కుట్ర కూడా దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఈ ప్రజా ఆస్తిని కూల్చివేసేందుకు ఆ మాఫియాకు ఇంత ధైర్యం ఎక్కడిది? స్థానిక రాజకీయ నాయకులు, అధికారుల అండదండలు లేకుండా ఇంత పెద్ద కుట్రకు పాల్పడటం సాధ్యమేనా? రైతుల ప్రయోజనాలను కాలరాసి కేవలం డబ్బు కోసమే పనిచేసే ఈ మాఫియా పై ప్రభుత్వం ఎందుకు ఉక్కుపాదం మోపడం లేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



# అమీర్ పేట్ గ్రామానికి 10 లక్షల రూపాయల నిధులు

లక్ష్మారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులుభూమి పూజ చేసిహెచ్ యాదయ్యసిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ కృషితో అమీర్పెట్ గ్రామంలో డీమఫ్ట్ ఫండ్ నిధులు పది లక్షల రూపాయలు నూతన డ్రైనేజీలకుకృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన అమీర్‌పెట్ గ్రామ ప్రజలు, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న,మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,తో పాటుగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,అమీర్‌పెట్ గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్,మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు మరియు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్,మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు,సాంబ మల్లేష్,శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు కరన్ కోట్ మల్లికార్జున్,చాకలి యాదయ్య ,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డప్పు నరసింహ,కెజె ప్రసాద్ ,బాలకృష్ణ ,సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అనుగ్రహంతో పబ్బు రాజు గౌడ్ దంపతులు ఉన్నత పదవులు అధిరోహించాలి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో శనివారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరనమునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్–అరుణ, దంపతుల పెళ్లి రోజు సందర్భంగా శ్రీ సీత రామాచంద్రస్వామిదేవాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి,పాలకవర్గం కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం,వర్కల వెన్నల–రవి గౌడ్ తూర్పటి నర్సింహా అన్నప్రసాద వితరణ చేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్–అరుణ పుణ్య దంపతుల పేరు మీద అన్న ప్రసాద వితరణ అయ్యప్ప మాలాధారణ వేసుకున్న భక్తులకు చేయడం మాకు సంతోషం పబ్బు రాజు గౌడ్–అరుణ మరియు ప్రభుత్వ పరంగా ఉన్నత పదవులు అధిరోహించాలి అని అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలి అయ్యాప్ప స్వామి వారిని కోరుకున్నారు అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు అయ్యప్ప మాల దారణ ఉన్నప్పుడు ఎంత నిష్టగా ఉంటారో మాల విసర్జన చేసిన తర్వాత కూడా చెడు వ్యసనాలకు వదిలేయాలి మంచి మార్గంలో నడుస్తూ నిత్యం అయ్యప్ప నామస్మరణ చేసుకుంటూ ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ మొగుదాలరమేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ రాచకొండ భార్గవ్ ఉడుగు శ్రీనువాస్ గౌడ్ బోడిగే బాలకృష్ణగౌడ్ కంచరకుంట్ల రాంరెడ్డి సుర్వి మహేష్ గౌడ్ గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు గౌడ్ కుంటల శశికాంత్ పాశం కృష్ణ బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, పెంబర్ల గణేష్, పస్తం గంగారాములు చెరుకు లింగస్వామి బుర్ర శివ గౌడ్ ముదిగొండ మహేష్ దేప శ్యామ్ సుందర్ తొర్పునూరి లింగస్వామి పబ్బత్ వెంకటేష్ బక్క సాయి తదితరులు పాల్గన్నారు.



# ముక్కాల వీరవెంకమ్మ గారి

## చిత్రపటానికి నివాళులు అర్పించిన మానసా నాని

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

సత్తుపల్లి: గంగారం గ్రామం లో ముక్కాల వీరవెంకమ్మ గారు ఇటీవల మరణించగా, వారి చిత్రపటానికి లికాంగ్రెస్ యువ నాయకులు మానస నాని గారు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చెక్ డ్యామ్ కూల్చివేత వెనుక అసలుకారకులు ఎవరు..? రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,, కేవలం ఆర్థిక లాభాల కోసం వేల ఎకరాల సాగుకు ప్రాణాధారం అయిన చెక్ డ్యామ్‌ను రాత్రికి రాత్రే కూల్చేయడం ప్రాంత ప్రజలకు భారీ దెబ్బ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విలాసాగర్ చెక్ డ్యామ్ ఘటన మరువకముందే గుంపుల మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను విధ్వంసం చేయడం వెనుక ఘోరమైన కుట్ర ఉందని ఆయన పేర్కొన్నారు.సుమారు 30 కోట్ల రూపాయల ప్రజాదానంతో నిర్మించిన చెక్ డ్యామ్‌ను కొంతమంది స్వార్థపరులు నాశనం చేయడం దుర్మార్గపు చర్య అని రైతులు కూడా స్పష్టంగా చెబుతున్నారని ఆయన తెలిపారు. చెక్ డ్యామ్ వలన నీటి నిల్వ ఉండడం ఇసుక తవ్వకాలకు అడ్డంకిగా మారుతుందని, ఈ అడ్డంకిని తొలగించడానికే ఇసుక మాఫియా ఈ విధ్వంసానికి పాల్పడిందని పరిస్థితులు సూచిస్తున్నాయని అన్నారు. కోట్ల రూపాయల అక్రమ లాభాల కోసం చేసిన ఈ దుష్కార్యం పది గ్రామాల రైతులకు సాగునీటిని నిలిపివేసిన విషాదకరం సంఘటనగా ఆయన అభివర్ణించారు.ఇంత పెద్ద కుట్రకు రాజకీయ నాయకులు, అధికారులు అండదండలు లేకుండా సాధ్యం కాదనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను కాలరాస్తూ ఇసుక మాఫియా దోపిడీ కొనసాగుతున్నందున ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని, దోషులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యామ్‌లను కాపాడుకోవడం రైతులు, ప్రజలు, ప్రభుత్వం అందరి బాధ్యత అని గుర్తుచేస్తూ.. ఇలాంటి అరాచకాలను అరికట్టేందుకు పౌర సమాజం గళమెత్తి, పోలీసులపై ఒత్తిడి తెచ్చి, మాఫియాను బహిర్గతం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. మానేరు వాగు మనుగడను రక్షించడమే రైతుల భవిష్యత్తు కాబట్టి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల భారత దేశ మొదటి హెూంమంత్రి 500పై చిలుక సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. యూనీటి మార్చ్ ఎక్ భారత్ అత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు డా,చిట్నేని రఘు కార్యక్రమ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేశ్ ,గుగ్గిళ్ళ తుకారాం, దొనికెల నవీన్ ,మాజీ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్ పెండం గణేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్ మ్యాకాల గణేష్ కిసాన్ మోర్చా అధ్యక్షుల ఎల్లల నారాయణ రెడ్డి సీనియర్ నాయకులు ఇందూరు సత్యం ఇందూరి తిరుమల వాసు పోతుగంటి శ్రీను చిరుమల్ల ధనుంజయ రచమడుగు శ్రీనివాస్ రావు చెట్పల్లి ఓం ప్రకాష్ జక్కుల ప్రవీణ్ వళ్ళోజి నగేష్ ఉప్పులూటీ రాఘవులు రాధారపు సత్యనారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు గోనెల రాజశేఖర్ మరిపెల్లి నవీన్ గుండేటి సాయి ధమ్మా సంతోష్ ఎడమనపెల్లి సాయి ఆదేపు ప్రణయ్ మరియు తదితర బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:22 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,హాలియా పట్టణ కేంద్రంలో, లక్ష్మీనరసింహ గార్డెన్స్ నందు"మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి"లో భాగంగా"ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం"లో అధిక సంఖ్యలో మహిళలు,మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు,పట్టణ ప్రజలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు మరియు నల్గొండ జిల్లా సబ్-కలెక్టర్ అమిత్ నారాయణ తో పాటు హాజరై"ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ"చేసిన స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 22 నవంబర్ 2025. బాధిత? కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు..ఈరోజు ధర్మ తండా లో ధర్మ తండా మాజీ సర్పంచ్ భూక్య బాలు నాయక్ సతీమణి భూక్య మంగమ్మ మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ , సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ నాయక్ ,మాజీ ఎంపి టిసి రమ బాయ్ , మైబు సింగ్ రాథోడ్, అమృతండా గ్రామ అధ్యక్షుడు అబ్బులు నాయక్, మాజీ సర్పంచ్ మేగ్య నాయక్ , బొంత శ్రీను , మాజీ అధ్యక్షుడు శంకర్ నాయక్, మేడి సంతోష్ ఉప్పరి వీరా స్వామి, ఉప్పరి నర్సింహ స్వామి, సిద్ధ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని.ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/22మణుగూరు .మండలం. గుట్ట మల్లారం గ్రామం లో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు.పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే. మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలన మరింత సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని ఎమ్మెల్యేపాయం .ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో. ఏ డి ఏ తాతారావు , డిటిరామారావు , ఎంపీ ఓ.వెంకటేశ్వర్లు , ఎంఈఓ నాగజ్యోతి , ఏ ఈ ఓ లక్ష్మణరావు , డి వేశ్యా నాయక్ , ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి , మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







# ఘనంగా టీ.జే.ఎం.యు వ్యవస్థాపక అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఐ.ప్రభాకర్ జన్మదినోత్సవం సందర్భంగా చర్ల మండల కేంద్రంలోని సాగర్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణి చేసిన అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది టీ.జే.ఎం.యు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వలభోజు సుదర్శనా చారి.ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ జన్మదిన వేడుకను తనమీద ఉన్న గౌరవంతో నిర్వహించడం జరిగిందని ప్రభాకర్ అందరిని అప్తమిత్రులుగా చూస్తారని జర్నలిస్ట్ వృత్తిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి సహాయం చేస్తారని మాలాంటి ఎందరికో గురువు స్థానంలో ఉన్న ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండలంలోని టీ.జే.ఎం.యు యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/22 మణుగూరు మండలం అశోక్ నగర్ నందు గల కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆడబిడ్డలకు పుట్టింటి కానుక గా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల గౌరవం, వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ మహత్తర సంక్షేమ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు సీతక్క పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్ లేదా ఆర్డిఓ స్థాయి అధికారిని ప్రత్యేక పర్యవేక్షకులుగా ఉంటారని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం అనేది తెలంగాణ సంప్రదాయం. అందుకే ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గాల్లోని అన్ని మండల కమహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు వాటికి మహిళలను యజమానులను చేశాం. స్కూల్స్‌లో యూనిఫాం కుట్టే కుట్టుపని బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని ఈ సందర్భంగా తెలియపరచిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్

# ఔషధాలతో అనారోగ్యాలు పకృతి వ్యవసాయంతో ఆరోగ్యాలు



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జి వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ చేసిన సమ్మయ్య అనే రైతు యొక్క ఫీల్డ్ వద్దకు రైతులను తీసుకువెళ్లి వారికి ప్రకృతి వ్యవసాయంలో పద్ధతుల గురించి మరియు రైతు యొక్క అనుభవాలు చెప్పించడం జరిగింది. మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన మన ఆరోగ్యం నేల ఆరోగ్యం బాగుంటుందని రైతులకు వివరించడం జరిగింది. వరి పంట కోసిన తర్వాత గడ్డి కొయ్యకాలను తగలబెట్టకుండా డ్రొపేల్ చల్లమని మురిగిన తర్వాత దున్నమని నేలపై తగలబెట్టడం వలన మన ఆరోగ్యం నేల ఆరోగ్యం దెబ్బతింటుందని రైతులకు వివరించడం జరిగింది. బీజామృతంతో విత్తన శు ద్ధి చేసుకోవాలని బీజామృతం తయారీ విధానం ఉపయోగం వివరించడం జరిగింది.ఇందులో భాగంగా వెంకటేశ్వర్ల పల్లి ఫీల్డ్ కోఆర్డినేటర్ గిరవేన అభిషేక్ యాదవ్ రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో వరి సాగు విధానాలు గురించి మరియు కషాయాల తయారీ వాడే విధానాలు గురించి రైతులకు వివరించడం జరిగింది.



# వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలో మరియు రూరల్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి కోకో క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, మండములోని ధర్మోజీగూడెం జయ కన్వెన్షన్ హాల్లో జరిగే అందోల్ మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ చెరుకురి మల్లారెడ్డి ల్ మేనకోడలు వివాహ మహెూత్సవ కార్యక్రమం లో,చౌటుప్పల్ పట్టణంలోని లక్కారం ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి సభ్యులు పాశం లక్ష్మీపతి గౌడ్ సోదరుడి కుమారుడి వివాహ కార్యక్రమంలో చౌటుప్పల్ లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో,మండలంలో దామెర గ్రామంలో సాతిరి రమేష్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహా గౌడ్ అధ్యక్షులు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ వారు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం23 నవంబర్2025

# మానేరు చెక్‌డ్యామ్ ధ్వంసం వేల ఎకరాల రైతులకు పెనుదెబ్బ! బరితెగించిన ఇసుక మాఫియాచెక్‌డ్యామ్ కూలిపోగా రైతుల పంటకే గండం






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశంమానేరు నదిపై తనుగుల వద్ద గత ప్రభుత్వం 23 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యాం శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మికంగా తెగిపోవడంతో పరిసర ప్రాంతాల్లోని రైతాంగం తీవ్ర ఆందోళనకు లోనైంది. మూడు సంవత్సరాలుగా నిండుకొండలా నిల్వ నీటిని సేకరించి, పెద్దపల్లి%-%కరీంనగర్ జిల్లాల జమ్మికుంట, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల రెండు వేల ఎకరాలకు వరదానిగా పరిణమించిన ఈ చెక్ డ్యాం ధ్వంసం కావడంతో రైతుల గుండెల్లో కుదుపు నెలకొంది. రెండు పంటలతో వ్యవసాయం వికసించిన ఈ ప్రాంతం ఒక్కసారిగా అనిశ్చితి మేఘాల ముసుగులో పడిపోయింది. "ఇక భవిష్యత్తు పంటకాలం ఏం అవుతుందో?" అన్న ఆరాటంతో రైతులు విలవిలలాడుతున్నారు.ఇసుక మాఫియా పన్నాగమేనా?జమ్మికుంట, వావిలాల, తనుగుల మానేరు తీరప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా రోజురోజుకూ పెరుగుతుండటం తెలిసిందే. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెన్నుబాగుగా చేసుకున్న ఇసుక మాఫియా మానేరులో నీటిని కిందికి వదిలిస్తే తేలే ఇసుకను సులభంగా సేకరించి అమ్ముకునే కుట్రకు పాల్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెక్ డ్యాం జలాశయంలో నీరు నిల్వ ఉన్న కారణంగా ఈ ప్రాంతంలో ఇసుక కొరత ఏర్పడింది. దీంతో నిల్వ నీటిని తగ్గించేందుకు డ్యాంను పాడుచేయడమే లక్ష్యంగా ఇసుకాసురులు దుశ్చర్యకు దిగారని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. వరదల సమయంలో కూడ కదలని ఈ డ్యాం, నీటి ఒత్తిడి లేని వేళ తెగిపోవడం వెనుక మాఫియా దాడి తప్ప మరేమీ లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు."అనుమానాస్పద అంశాలు ఉన్నాయి" ఇరిగేషన్ ఏఈ శ్రావణ్ చెక్ డ్యామ్ నిర్మాణంలో 25 ప్యానెల్స్ ఉండగా, వాటిలో మూడు ప్యానెల్స్ పూర్తిగా ధ్వంసమైనట్లు ఇరిగేషన్ ఏఈ శ్రావణ్ తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా స్థిరంగా నిల్వ నీటిని భరించిన డ్యాం ఇప్పుడు ఎందుకలా కూలిపోయిందనే దానిపై సాంకేతిక విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం మూడు కోట్లకు పైగా నష్టం జరిగినట్లు వెల్లడించారు."రబీ పంట ప్రమాదంలో పడింది" వావిలాల రైతు శ్రీపతి రవీందర్డ్యాం కూలిపోవడంతో వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతు శ్రీపతి ఆవేదన వ్యక్తం చేశారు. రబీ సీజన్ పూర్తిగా అనిశ్చితిలో పడిందని, ప్రభుత్వం అత్యవసరంగా డ్యాం పునర్నిర్మాణానికి చర్యలు తీసుకొని రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు.



# ఎస్ జీ ఎఫ్ రాష్ట్రస్థాయి ఖో-ఖో క్రీడపోటీలకు సర్వంసిద్ధం

చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) 69వ తెలంగాణ రాష్ట్రక్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్విస్తూన్న ఖో-ఖో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు జడ్పి పాఠశాల పంతంగి సర్వంసిద్ధం అయింది.శనివారం రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడాపోటీలకి సిద్ధమవుతున్న క్రీడా ప్రాంగణంను స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎలికట్టే గురువరావు పరిశీలించారు.పలు జిల్లాల వస్తున్న క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కందడి దశరథ రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడాపోటీలు నవంబర్ 23 నుండి 25 నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలల్లో బాల,బాలికల జట్లు 10 జిల్లాల నుండి 240 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం విచ్చేస్తున్నట్లు తెలిపారు. శనివారం క్రీడా ప్రాంగణంలో పోటీలకు సంబంధించిన పలు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో జడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి గారు నా భూమిని కాపాడండి..

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్పట్టా ఉన్న నా భూమిని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారు..డిప్యూటీ సీఎం కు మొరపెట్టుకున్న జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ..వెంటనే అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ %ఒ/శ% నాగేశ్వరరావు కి చెందిన పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 382, 383, 384 లో ఎకరం 20 కుంటల భూమి ఉండగ దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్స్ తెలంగాణ పాస్ బుక్ ఉన్నాయని. అయితే జానకిపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందుతూ ఈరోజు బోనకల్లు మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిని కలిసి బట్టి గారు నా భూమిని కాపాడండి అంటూ వేడుకొంది. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి స్పందించి అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నరసమ్మకు న్యాయం చేయాలని అక్కడున్న రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.

# తల్లాడ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి పోటీ చేయనున్నారు. తల్లాడ జనరల్ స్థానానికి కేటాయించడంతో ఆయన తల్లాడ సర్పంచ్ సీటుపై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో వార్డు సభ్యులుగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులుగా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులుగా, నీలాద్రి దేవాలయ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లాడ పంచాయతీలో అందరికీ సుపరిచితుడుగా, సౌమ్యుడుగా పేరుగాంచిన ఆయన ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. పంచాయతీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు తత్సంబంధాలు ఉండటంతో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు తీసుకొచ్చారు. ఈనాడు భారీగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడుగా పని చేశారు. ఆయనపై ఉన్న నమ్మకాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు కూడా గుర్తించి నీలాద్రి ఆలయ డైరెక్టర్ పదవిని అప్పగించారు. తల్లాడ పంచాయతీలో మంచి పేరు, ప్రఖ్యాతలు కలిగిన నాగిరెడ్డి సర్పంచిగా పోటీ చేస్తే ఎలా ఉంటుందో మరికొద్ది రోజుల్లో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# "రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" ఎమ్మెల్యే విజయరమణ రావు




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం మడక గ్రామంలో 42 ఆర్ కెనాల్ నుండి పోత్కపల్లి పరిసర ప్రాంతాలకు సాగునీరు అందేందుకు పోత్కపల్లి ఊర చెరువులోకి నీరు చేరేలా రైతుల సహకారంతో వారి పొలాల గుండా కాల్వ తీయడం ప్రారంభమైంది. ఈ పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. సాగునీరు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసిందని, కొనుగోలు కేంద్రాల్లో వద్ద కటింగ్ పేరుతో అన్యాయం చేసి రైతుల నడుం విరిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వద్ద కటింగ్ పూర్తిగా రద్దు చేసి రైతులకు అండగా నిలిచామని గుర్తుచేశారు.కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని, సాగునీటి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ తీతకు సహకరిస్తున్న రైతులను అభినందిస్తూ, ప్రతి రైతు ఎదుగుదల ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి...

జిల్లా (ఇంచార్జ్) విద్యాశాఖ అధికారి శారద ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం డిసెంబర్ 5 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి, ఫిబ్రవరి 2026 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేట్ టెక్నికల్ పరీక్ష లేదా దీనికి సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్ లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. టెక్నికల్ కోర్స్ పరీక్షకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ %ఠఠఠ.ఎఎ.శశీ.ఱఅ% లో డిసెంబర్ 5, 2025 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారం ను సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నవజ్యోతిహైస్కూల్లోఘనంగా1985 -2015 విద్యార్థుల ఆలూమ్ని మీట్

కుత్బుల్లాపూర్ నవంబర్ 22 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 – చింతల్ డివిజన్ ఐడిపిఎల్ లోని నవజ్యోతి హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల (1985-2015) సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన అలుమ్ని మీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థుల పాఠశాలల ఉపాధ్యాయులు, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినపుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గడించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపల్ రూపారాణి బొమ్మ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్లా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పబ్బు రాజు గౌడ్- అరుణ

## దంపతుల 28వ వివాహ వార్షికోత్సవం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పబ్బు రాజు గౌడ్ – అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,చౌటుప్పల్ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో పబ్బు రాజు గౌడ్ దంపతుల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,పాశం సంజయ్ బాబు సైదులు గౌడ్,కరీం, బొడిగె బాలకృష్ణ,కంచరకుంట్ల రామిరెడ్డి,మాలిగే మల్లేష్, సంద గళ్ళ సతీష్, ఉబ్బు రమేష్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, పస్తం గంగా రాములు,దేప రాజు,పబ్బు శ్రీకాంత్, బొంగు శ్రీను, ఊదరి నరసింహ, వర్కాల కుమార్,ఎండి ఏజాస్, చింతకింది గణేష్, నల్ల బాలరాజు,పాలకూర్ల మహేష్,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు దీక్ష



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/22 మిత్రులారా నమస్కారం. గౌరవ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ఈనెల 29న "దీక్షా దివస్" ను జిల్లా పార్టీ కార్యాలయం కొత్తగూడెం నందు నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో.. ఈనెల 26న ఉదయం 11 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయం కొత్తగూడెం నందు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి జిల్లాలోని మాజీ శాసనసభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, పిఏసీఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను. రేగా కాంతారావు బిఆర్ఎస్పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మద్యం మత్తులో నిర్లక్ష్యపు డ్రైవింగ్ బాలుడిని ఢీ కొట్టిన బైక్




భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారంలోని బస్ స్టాప్ దగ్గర బైక్ ఢీకొని బాలుడికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయపడిన బాలుడిని ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల నుంచి చెన్నూరు వైపు మద్యం మత్తులో అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడపడం వల్ల యాక్సిడెంట్ జరిగిందని స్థానికులు తెలిపారు. యాక్సిడెంట్ చేసిన వ్యక్తి కోటపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

## అవగాహన సదస్సు : ఎస్సై దికొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన సదస్సును పోత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ,, విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులకు గౌరవం ఇవ్వడంతో పాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకుండా లక్ష్యంతో చదువుకోవాలని, ఉపాధ్యాయులను మార్గదర్శకులుగా భావించాలని చెప్పారు.18 ఏళ్లు నిండని అమ్మాయిలకు వివాహం చేయడం బాల్యవివాహమని చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు అవసరమైనప్పుడే మొబైల్ ఫోన్లు వాడాలని, క్రమశిక్షణ మంచి ప్రవర్తనతో ఉండాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.మైనర్ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెచ్చరించారు. అమ్మాయిలు%-%మహిళల పట్ల గౌరవం చూపాలని, ఇవ్ టీజింగ్%-%రాగింగ్ వంటి నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి మంచి పౌరులుగా ఎదగాలని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యుడు ఏసు దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డ్వాక్రా రుణ వేధింపులతో మహిళల ఆవేదన

ప్రజా గుంతకల్ న్యూస్ // ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్భట్టి కాన్వాయ్‌ని ఆపి ఫిర్యాదు చేసిన గోవిందాపురం,ఆళ్లపాడు మహిళలు10 లక్షల రుణానికి 15 లక్షలు వసూళ్లు చేస్తున్న అధికారులపై ఆగ్రహంఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో డ్వాక్రా రుణాల పేరుతో జరుగుతున్న వేధింపులు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాయన్నపేట గ్రామానికి చేరుకోగానే ఆళ్లపాడు, గోవిందపురం గ్రామాలకు చెందిన మహిళలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని తమ ఆవేదన వ్యక్తం చేశారు.భాగం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు సమసమూహంగా చేరి వినతిపత్రం అందజేశారు. “మాకు 10 లక్షల రుణం మంజూరు చేశారు%ॗ% కానీ ఇప్పుడు 15 లక్షలు కట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నరన్నారు. వసూలు పేరుతో ఇంటి.. ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆరోపించారు. మా మీద అధిక వడ్డీలను బలవంతంగా మోపుతున్నారు” అని మహిళలు భట్టి విక్రమార్కకు తెలియజేసారు.వాస్తవ రుణం కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయడం చట్టవిరుద్ధం అని, దీనిపై వెంటనే విచారణ జరిపి, మహిళలను వేధిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మహిళల ఫిర్యాదును జాగ్రత్తగా విని, తక్షణమే అధికారులను పిలిచి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం.



# అలేటి లలితకు కళ్యాణలక్ష్మి చెక్కు అందజేత

శంషాబాద్: మన సాక్షి గొంతుక శంషాబాద్ మున్సిపాలిటీ, 8వ వార్డ్ యువ నాయకుడు తోకల మురళీకృష్ణ చేతుల మీదుగా ఆడపడుచు అలేటి లలితకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.1,00,116 చెక్కు అందించారు.రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లలిత తల్లిదండ్రులు ఆలేటి జంగయ్య దంపతులు ఆనంద భాష్పాలతో మాట్లాడుతూ,“ప్రభుత్వం ఇచ్చిన ఈ సాయం మా కూతురు పెళ్లికి చాలా పెద్ద బలం. మురళీకృష్ణ స్వయంగా మా ఇంటికి వచ్చి చెక్కు అందజేశారు. వీరిద్దరి పట్ల ఎనలేని కృతజ్ఞతలు” అని భావోద్వేగంతో తెలిపారు.కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల ఆడపిల్లల వివాహ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఇది మరో నిదర్శనంగా నిలుస్తోంది



# సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో

## పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:22నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం చింతలపాలెం గ్రామంలో డప్పులతో,మేళతాళాలతో ఊరేగింపుగా కోలాటం ఆడే మహిళలు మరియు గ్రామ పెద్దలు బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని సాదరంగా ఆహ్వానించడం జరిగింది.గ్రామంలోని మహిళలు కోలాటం నేర్చుకుంటున్నారని సైదారావు ద్వారా తెలుసుకొని వారికి చీరలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న మాట్లాడుతూ సీతారామ చంద్ర స్వామి దేవాలయం చాలా ప్రసిద్ధి చెందిన మరియు పురాతనమైన దేవాలయం.... ఇలాంటి దేవాలయాన్ని మనం కాపాడుకోవాలని,చిన్న చిన్న మరమ్మతులు చేసుకొని గుడిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని,మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని చెప్పడం జరిగింది.ఈ చుట్టూ ప్రక్కల దేవాలయాల్లో లేని ఒక ప్రత్యేకత ఒక్క చింతలపాలెం గ్రామ సీతారామ చంద్ర స్వామికి మాత్రమే ఉత్తర ద్వార దర్శనం వున్నదని పంతులు చెప్పడం జరిగింది.ముక్కోటి ఏకాదశి రోజున లక్ష పుష్పార్చన జరుగుతుందని పంతులు తెలిపారు...ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని శాలువాతో ఘనంగా సత్కరించిన కోలాటం ఆడే మహిళలు మరియు గ్రామ పెద్దలు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో నెల్లికల్ తాజా మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సర్పంచ్ సైదారావు,చింతల రామలింగయ్య, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం, కోలాట మహిళలు, గ్రామ యువత మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు...



# మృతి చెందిన స్నేహితుని మరువని స్నేహితులు

## ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని ,లక్ష్మాపూర్ గ్రామంలో గత వారం రోజుల క్రితం చిన్ననాటి స్నేహితుడు కొన్నేరాములు అనారోగ్యంతో మృతి చెందాడు, ఆ కుటుంబాన్ని తనతో చదువుకున్న విద్యార్థులు, మిత్రులు పరామర్శించి ఆ కుటుంబానికీ ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. స్నేహితులంతా కలిసి తమ వంతు సహాయాన్ని, తన తండ్రి కొన్నే సిద్ధిరాములు తల్లి , భార్య రజిని లకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జంగిలి సాయిబాబా, నిడిగొండ లక్ష్మణ్,ఇజ్జగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బట్టి జగపతిని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 22 ) మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి.జగపతికి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో కాలికి శాస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా శనివారం అపోలో ఆసుపత్రిలో బట్టి.జగపతిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు.హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి లు పరామర్శించారు.బట్టి జగపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.వీరి వెంట మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల.ఆంజనేయులు, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,జగపతి కుటుంబ సభ్యులు సతీమణి లలిత కుమారుడు బట్టి.ఉదయ్, తదితరులు ఉన్నారు.

# డిసిసి నూతన అధ్యక్షురాలికి హార్దిక శుభాకాంక్షలు

## కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, డిసిసి అధ్యక్షురాలుగా, నూతనంగా నియామకం అయినా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి లకావత్ ధన్వంత్‌లక్ష్మి నారాయణ కి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు బచ్చన్నపేట మండలంలో సిసి రోడ్లు మంజూరు చేయించి మండల అభివృద్ధికి కృషి చేశారని, వారి నాయకత్వంలో జనగామ జిల్లా ,నియోజకవర్గం, మరింత అభివృద్ధి చెందబోతుందని వారి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని తెలియజేశారు. బీదల పక్షాన పోరాడే ధైర్యం గల మహిళ అని గుర్తించి డిసిసి అధ్యక్షురాలుగా నియమించిన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకధన్యవాదాలుతెలియజేశారు.అదేవిధంగా డాక్టర్ లక్ష్మీనారాయణ జనగామ జిల్లా ప్రాంత ప్రజలకు వైద్య ,ఆరోగ్య సేవలు అందించిన గొప్ప వైద్యుడు అని ,వారి నాయకత్వంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.